ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 10.03.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో పర్యటిస్తారు. పలు అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించి జాతికి అంకితం చేస్తారు.

2. చమురు శుద్ధి కర్మాగారాలకు LPG ఉత్పత్తి పెంచాలని గృహ వినియోగం కోసం అదనపు ఉత్పత్తిని ఉపయోగించాలని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది.

3. దేశంలోని వివిధ ట్రిబ్యునళ్ల చైర్మన్లు, సభ్యుల పదవీకాలాన్ని పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనను సుప్రీంకోర్టు ఆమోదించింది.

4. ప్రపంచ హాకీ కప్ 2026 క్వాలిఫయర్స్‌లో నిన్న హైదరాబాద్‌లో స్కాట్లాండ్, భారత్ మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది.

-------------------------

**MORN. PM VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు కేరళ, తమిళనాడులలో పర్యటిస్తారు. కేరళలోని ఎర్నాకుళంలో 10 వేల 800 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి జాతికి అంకితం చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారు. తర్వాత తమిళనాడులోని తిరుచిరాపల్లిలో 5 వేల 650 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, జాతికి అంకితం చేస్తారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

**NSD**

------------------------------

**MORN. PM- NEPAL**

నేపాల్ ఎన్నికల్లో ఆర్ఎస్పి అద్భుత విజయం సాదించడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ చైర్మన్ రబీ లామిచానే , ఆర్ఎస్పి నాయకుడు బాలేంద్ర షాలను అభినందించారు. రెండు దేశాల పరస్పర శ్రేయస్సు, పురోగతి కోసం భారత్ కొత్త ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందన్నారు.. భారత, నేపాల్ సంబంధాలు భవిష్యత్తు లో మరింత బలోపేతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

------------------------------

**JAISHANKAR**

పశ్చిమ ఆసియాలో పరిణామాలను ప్రభుత్వం నిశితంగా పర్యవేక్షిస్తోందని, సంబంధిత మంత్రిత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ తెలిపారు. పశ్చిమ ఆసియాలోని పరిస్థితులపై రాజ్యసభలో ఒక ప్రకటన చేస్తూ, అక్కడి పరిస్థితి దృష్ట్యా పౌరుల భద్రత, రక్షణకు ముప్పు వాటిల్లకుండా చూసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని డాక్టర్ జైశంకర్ పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు దౌత్యపరమైన ప్రయత్నాలను కొనసాగించడమే సరైన మార్గమని ప్రభుత్వం విశ్వసిస్తోందని తెలిపారు.

**S/B-S JAISHANKAR**

**NSD**

------------------------------

**MORN. GOVT-LPG**

చమురు శుద్ధి కర్మాగారాలకు LPG ఉత్పత్తి పెంచాలని గృహ వినియోగం కోసం అదనపు ఉత్పత్తిని ఉపయోగించాలని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం గృహావసరాలకు దేశీయ LPG ప్రాధాన్యత ఇస్తునాదని, నిల్వ చేయడం, బ్లాక్

మార్కెటింగ్‌ను నివారించడానికి 25 రోజుల ఇంటర్-బుకింగ్ వ్యవధిని ప్రవేశపెట్టిందని ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో, తెలిపింది. దిగుమతి చేసుకున్న LPG నుండి ఆసుపత్రులు, విద్యాసంస్థలు వంటి ముఖ్యమైన రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొంది. రెస్టారెంట్లు, హోటళ్ళు , ఇతర పరిశ్రమలకు LPG సరఫరా కోసం సమీక్షించేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీల ముగ్గురు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

------------------------------

**REV. SC- TRIBUNAL**

దేశంలోని వివిధ ట్రిబ్యునళ్ల చైర్మన్లు, సభ్యుల పదవీకాలాన్ని పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను సుప్రీంకోర్టు  ఆమోదించింది. ఈ ఏడాది సెప్టెంబర్ 8 వరకు వారి పదవీకాలాన్ని సుప్రీంకోర్టు పొడిగించింది. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో లేదా పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో సభ్యుల నియామకాలకు సంబంధించిన కొత్త ట్రిబ్యునల్ బిల్లును తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోందని అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి చెప్పిన తర్వాత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ , జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ ప్రతిపాదనను ఆమోదించింది.

**NSD**

------------------------------

**RS-DISCUSSION ENVIRONMENT**

పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పు శాఖ పని తీరుపై రాజ్యసభ చర్చ చేపట్టింది. బిజెపి సభ్యుడు ఘనశ్యాయం తివారి చర్చను ప్రారంభిస్తూ ప్రాచీన కాలం నుంచి మన దేశ సంస్కృతి ప్రకృతి, పర్యావరణం పై ముడిపడి ఉందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ముఖ్యంగా అటవీ విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రశంసించారు. వైసిపి సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నీటి భద్రత కు ప్రాధాన్యం ఇవ్వాలని

కోరారు. ప్రపంచ జనాభాలో 18 శాతం గా ఉన్న మనకు నాలుగు శాతమే వినియోగించదగిన తాజా నీరు అందుబాటులో ఉందని, దేశంలో 60 కోట్ల మంది ప్రజలకు నీటి సమస్య ఉన్నదని నీతి ఆయోగ్ తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

**S/B – TIWARI**

**NSD**

--------------------------

**JAISHANKAR ITALY**

కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ నిన్న ఇటాలియన్ విదేశాంగ మంత్రి ఆంటోనియో టజానితో ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమ ఆసియాలోని పరిస్థితిపై ఇటాలియన్ విదేశాంగ మంత్రితో చర్చించినట్లు డాక్టర్ జైశంకర్ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు.

**NSD**

**------------------------------**

**PRADHAN-WEBINAR**

జాతీయ విద్యా విధానం 2020 సమ్మిళిత విద్యను అందిస్తుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. విద్య, ఉపాధి, ఆవిష్కరణ , పరిశోధనలకు ఈ సంవత్సరం బడ్జెట్ పెద్ద ఎత్తున ప్రోత్సాహాన్ని ఇస్తుందని అన్నారు. న్యూఢిల్లీలో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ - ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం అనే అంశంపై వర్చువల్‌గా పోస్ట్ బడ్జెట్ వెబినార్ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విషయం చెప్పారు.

మంత్రిత్వ శాఖలు, విద్యాసంస్థలు, పరిశ్రమల భాగస్వామ్యంతో విద్య నుండి ఉపాధికి సంబంధాలను బలోపేతం చేయడం, భవిష్యత్తుకు పాఠ్యాంశాలను అభివృద్ధి చేయడం, నైపుణ్య మార్గాలను విస్తరించడం ఆవిష్కరణ-ఆధారిత పర్యావరణ వ్యవస్థలను పెంపొందించడంపై చర్చలు జరిగాయి.

**NSD**

**------------------------------**

**VAISHNAW- WEBINAR**

దేశ సంస్కృతి, ఆహారం, లోకల్ ఉత్పత్తులను భారత ఆర్థిక రంగ ప్రపంచానికి ప్రదర్శిస్తోందని కేంద్ర సమాచార, ప్రసార మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. బడ్జెట్ అనంతర వెబినార్ - సబ్కా సాత్, సబ్కా వికాస్ - ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం అనే కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.  మీడియా వినోదంలో సాంకేతికత ప్రాథమిక పాత్ర పోషిస్తోందని,  ఈ రంగానాకి సహాయపడెందుకు WAVES ప్లాట్‌ఫామ్ తీసుకువచ్చామన్నారు.ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్  మొదటి క్యాంపస్ ముంబైలో స్థాపిస్తామని దేశంలోని యువత సరైన విద్యను అభ్యసించేందుకు,  నిపుణులుగా మారెందుకు సహాయపడుతుందని మంత్రి అన్నారు. ఇన్స్టిట్యూట్  తాత్కాలిక క్యాంపస్ ఇప్పటికే పనిచేస్తోందని, ఈ క్యాంపస్ సౌకర్యాలు ప్రపంచంలోనే అత్యుత్తమమైనవిగా ఉంటాయన్నారు.

**NSD**

---------------------------

**JITENDRA- 35TH SCOVA MEETING**

సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు న్యూఢిల్లీలో జరిగే స్వచ్ఛంద సంస్థల స్టాండింగ్ కమిటీ 35వ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి పెన్షనర్ల సంక్షేమ శాఖ ఈ సమావేశాన్ని నిర్వహిస్తోంది. ఈ సమావేశం ఫిర్యాదుల పరిష్కారానికి  సహాయపడుతుందని, తద్వారా కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల జీవన సౌలభ్యాన్ని మెరుగుపరుస్తుందని ఆ శాఖ తెలిపింది.

**NSD**

------------------------------

**ఇంటర్**

తెలంగాణాలో ఈ రోజు జరగనున్న ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం Physics Paper 2, Economics Paper 2 కి Set:-a ప్రశ్నాపత్రం ఎంపిక చేశారు. విద్యార్థులు గమనించగలరు.

**DESK**

---------------------------

**TELANGANA - CM**

సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల ముప్పును ఎదుర్కోనేందుకు రాష్ట్ర పోలీసు శాఖను సమగ్రంగా అప్‌గ్రేడ్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. నిన్న హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ పోలీస్ రిట్రీట్ 2026లో మాట్లాడుతూ సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, నియామకాలు వంటి అంశాలపై పోలీసు అధికారులు సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలనకు, పరిష్కారాలను సిఫార్సు చేసేందుకు ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తుందని ప్రకటించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో పోలీస్ రిట్రీట్ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ కింద 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల 2,100 కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉన్న CURE ప్రాంతాన్ని కీలక పెట్టుబడి కారిడార్‌గా అభివృద్ధి చేయడాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. ఢిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యం, ముంబై, చెన్నైలలో ట్రాఫిక్ రద్దీ, వరద ముప్పులను ప్రస్తావిస్తూ, తెలంగాణ పోలీసులు మెట్రోపాలిటన్ నగరాల నుండి పాఠాలు నేర్చుకుని, ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి తెలిపారు.

**NSD**

------------------------------

**MORN.ASSAM-RS ELECTION**

అస్సాంలో అధికార NDA కూటమి నుండి ముగ్గురు అభ్యర్థులు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు BJP నుండి జోగెన్ మోహన్ , తేరాష్ గోవాల్లా, యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ నుండి ప్రమోద్ బోరో రిటర్నింగ్ అధికారి నుండి ఎన్నికైన ధృవీకరణ పత్రాలు అందుకున్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షం రాజ్యసభ స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టలేదు.

**NSD**

------------------------------

**PUTIN-TRUMP-US IRAN WAR**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ , అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెలిఫోన్ సంభాషణలో ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం ,ఉక్రెయిన్ వివాదం గురించి చర్చించారని క్రెమ్లిన్ తెలిపింది. డిసెంబర్ తర్వాత జరిగిన తొలి చర్చల్లో ప్రపంచ నాయకులు ఇద్దరూ ఒక గంట పాటు సమావేశమయ్యారని, పుతిన్ దౌత్య సలహాదారు యూరి ఉషాకోవ్ అన్నారు. రష్యాకు కీలక మిత్రదేశంగా ఉన్న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధానికి పరిష్కారం కోసం రాజకీయ , దౌత్యపర చర్చలు అవసరమని  పుతిన్ పిలుపునిచ్చారని ఉషాకోవ్ అన్నారు.

**NSD**

------------------------------

**FIH HOCKEY**

FIH హాకీ ప్రపంచ కప్ 2026 క్వాలిఫయర్స్‌లో, నిన్న సాయంత్రం హైదరాబాద్‌లో జరిగిన రెండవ పూల్ B మ్యాచ్‌లో స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 2-2తో డ్రాగా ముగిసింది. భారత జట్టు ఉరుగ్వేపై 4-0 తేడాతో  విజయం సాధించిన విషయం తెలిసిందే. మహిళల హాకీ ప్రపంచ కప్‌కు అర్హత సాధించేందుకు జరిగే రెండు టోర్నమెంట్‌లలో హైదరాబాద్ లోఒకటి, చిలీలోని శాంటియాగోలో జరిగే మరో ఈవెంట్‌తో పాటు. హైదరాబాద్, శాంటియాగో రెండింటిలోనూ మొదటి, రెండవ , మూడవ స్థానాల్లో నిలిచిన జట్లు 2026 మహిళల హాకీ ప్రపంచ కప్‌కు అర్హత సాధిస్తాయి.

**NSD**

------------------------------

**MK** **MP-I**

**10.03.2026**

**MORN. PM VISIT**

Prime Minister Narendra Modi will visit Kerala and Tamil Nadu

tomorrow. In Kerala, he will inaugurate, dedicate to the nation, lay the foundation stone and flag off multiple developmental projects worth around 10,800 crore rupees in Ernakulum at 1:30 in the afternoon. Mr Modi will also address the gathering during the programme.

Later in Tamil Nadu, the Prime Minister will inaugurate, dedicate to the nation and lay the foundation stone for multiple development projects worth about 5,650 crore rupees in Tiruchirappalli. He will also address the public on the occasion.

**<><>Suparna/cb/0427HRS**

**MK MP-I 10.03.2026**

**JITENDRA- 35TH SCOVA MEETING**

Minister of State for Personnel, Public Grievances and Pensions Dr. Jitendra Singh will chair the 35th meeting of the Standing Committee of Voluntary Agencies (SCOVA) in New Delhi today. The meeting is being organised by the Department of Pension and Pensioners' Welfare to address issues concerning the welfare of Central Government pensioners.

The Department of Pension and Pensioners' Welfare said the meeting is expected to help strengthen policy coordination and address grievances, thereby improving ease of living for Central Government pensioners.

**<><>ANUPAM/ISHANI/NITIKA/cb/0448HRS**

**MK :: JAIRAJ MP-I 10.03.2026**

**TELANGANA - CM**

Telangana Chief Minister Revanth Reddy has called for a comprehensive upgrade of the state's police department to tackle the growing menace of cyber crime and narcotic drugs. He was speaking at the Telangana Police Retreat 2026, held in Hyderabad yesterday. Addressing senior police officials, the Chief Minister said the department faces two key challenges technical challenges, which can be resolved by providing resources and technology, and adaptive challenges, which require deeper understanding and strategic planning. Mr Reddy announced that the government will constitute a high-level committee headed by Chief Secretary K. Ramakrishna Rao to examine proposals submitted by police officials on issues including cyber crime, narcotics, and recruitment, and to recommend actionable solutions. The Chief Minister also announced that a Police Retreat will be organised every year in December.

The Chief Minister stressed that law and order is critical to attracting

investments into the state, and reaffirmed the government's commitment to achieving a three trillion US dollar economy by 2047 under the Telangana Rising 2047 vision. He also highlighted the development of the CURE region, spanning over 2,100 kilometres within the Outer Ring Road, as a key investment corridor. Referring to the rising air pollution in Delhi and the traffic congestion and flood threats in Mumbai and Chennai, Mr Reddy urged Telangana Police to draw lessons from metropolitan cities and plan proactively.

**SAPTHAGIRI, HYDERABAD/MAIL/0505 HRS.**

**MK MP-I 10.03.2026**

**MORN. GOVT-LPG**

The Government has issued order to oil refineries for higher LPG production and using such extra production for domestic use. This move came amid current geopolitical disruptions to fuel supply and constraints on supply of LPG.

In a social media post, the Ministry of Petroleum and Natural Gas said that the Government has prioritised domestic LPG supply to households and introduced 25 day inter-booking period to avoid hoarding and black marketing. It said that Non- domestic supplies from imported LPG is being prioritised to essential non-domestic sectors such as hospitals and educational institutions.

They Ministry further said that LPG supply to other non-domestic sectors, a committee of three Executive Directors of Oil Marketing Companies have been constituted to review the representations for LPG supply to restaurants, hotels and other industries.

**<><>AMAN/0346HRS**

**MK MP-II**

**10.03.26**

**PUTIN-TRUMP-US IRAN WAR**

Russian President Vladimir Putin and US President Donald Trump discussed the US-Israel war on Iran and Ukraine conflict during a telephone call, the Kremlin said. Putin's diplomatic advisor Yuri Ushakov said that both world leaders held a one-hour call in their first talks since December and Washington sought the discussion.

Ushakov said President Putin called for a quick political and diplomatic settlement to the US-Israeli war against Iran, which has been a key ally for Russia. The Russian leader also gave Mr Trump a description of the current situation on the line of contact where Russian troops are progressing with a lot of success in Ukraine war, he added.

**<><><>**

**BIMAL/NET/ 0446 HRS**

**MK** **MP II**
**10.03.26**

**FIH HOCKEY**

In FIH women Hockey World Cup 2026 Qualifiers, India were held to a 2-2 draw by Scotland in their second Pool B match in Hyderabad last evening. Indian team was in a strong position, leading 2-1 at half time but Scotland staged a late comeback to level the score in the third quarter and snatch a point.

The Hyderabad meet was one of the two qualifying tournaments for the Women's Hockey World Cup, alongside another event in Santiago, Chile. The teams finishing first, second and third in both Hyderabad and Santiago will earn direct qualification for the 2026 Women's Hockey World Cup. This year, the World Cup will be co-hosted by Belgium and the Netherlands.

**<><><> BIMAL/CB/NET/ 0447HRS**

**MK** **MP-I** **10.03.2026**

**VAISHNAW- WEBINAR**

Information and Broadcasting Minister Ashwini Vaishnaw has said that India's creator economy sector is showcasing the country's culture, food and hyper local products to the world. He said this while speaking yesterday at the Post Budget Webinar - Sabka Saath, Sabka Vikas - Fulfilling Aspirations of the People. Mr Vaishnaw emphasized that technology is playing a primary role in media entertainment, highlighting that the WAVES platform was created to help Indian creators in leading the sector.He added that WAVES has become a globally recognised platform bringing together policymakers and industry leaders to discuss methods of development in the sector. Mr

Vaishnaw also informed that WAVES has brought business of around one thousand crore rupees for the Indian creators.

**(S/B-ASHWINI VAISHNAW)**

**https://www.youtube.com/watch?v=14cSAnnJRnA**

The Minister further said that with the aim of institutionalising creator's economy, the first campus of Indian institute of Creative Technologies is being established in Mumbai. He said that the industry orientated institute will help the country's youth to get proper education and become expert in the relevant field. He highlighted that the temporary campus of the Institute is already operational, and the facilities of this campus have been rated among the best in the world.

**(S/B- ASHWINI VAISHNAW)**

**https://www.youtube.com/watch?v=14cSAnnJRnA**

**<><>SAMARTH/AMAN/CB/442HRS**

**MK MP-I 10.03.2026**

**MORN. PM- NEPAL**

Prime Minister Narendra Modi congratulated Chairman of the Rastriya Swatantra Party, Rabi Lamichhane and senior leader of the RSP, Balendra Shah on their electoral victories and the RSP's resounding success in the Nepal elections. In his telephone conversations with them, Mr Modi conveyed his best wishes for their forthcoming new Government and India's commitment to work with them for mutual prosperity, progress and well-being of the two countries. The Prime Minister expressed confidence that with joint endeavours, India and Nepal relations will scale new heights in the years ahead.

**<><>Suparna/cb/0430HRS**

**MK MP-I 10.03.2026**

**MORN.ASSAM-RS ELECTION**

In Assam, all three candidates from the ruling NDA alliance were formally declared elected unopposed to the Rajya Sabha and received their certificates from the Returning Officer yesterday. The three candidates are Jogen Mohan and Terash Gowalla of the BJP, and Pramod Boro of the United People's Party Liberal. As there was no withdrawal of candidacy, all three were formally declared elected to the Upper House of Parliament by the

Returning Officer. The opposition led by Congress did not fielded any candidates for the Rajya Saba seats.

**Aminul/GUWAHATI/cb/0411HRS**

**MK** **MP-I**
**10.03.2026**

**PRADHAN-WEBINAR**

Education Minister Dharmendra Pradhan has said that the National Education Policy 2020 advocates inclusive and accessible education and added that this year's budget gives a big push to education, employment, enterprise, innovation and research. He said this while addressing the concluding session of the Post Budget Webinar virtually on Sabka Saath Sabka Vikas - Fulfilling Aspirations of People in New Delhi yesterday. Mr Pradhan noted that the huge participation from a diverse set of domain experts and stakeholders reflected participatory governance in the truest sense. He thanked all the stakeholders for their valuable suggestions and insights and expressed confidence that they would play an important role in implementing the budget announcements on the ground.

**(S/B-DHARMENDRA PRADHAN)**
**https://x.com/dpradhanbjp/status/2030984856088494562?s=20**

The discussions focused on strengthening education-to-employment linkages, developing future-ready curricula, expanding skilling pathways. The meet also emphasized on fostering innovation-driven ecosystems through collaboration among ministries, academia, industry, civil society and implementation partners.

**<><>ROHAN/cb/04409 HRS**

**SANJIO** **EP II**
**09.03.26**

**REV. SC- TRIBUNAL**

The Supreme Court today approved a proposal of the Centre goverment extending the term of chairpersons and members of various tribunals in the country **who are about to be retired soon**. **The apex court extended their term till 8th September this year.** A bench of

Chief Justice Surya Kant and Justice Joymalya Bagchi approved the proposal after Attorney General R Venkataramani said that the Union government was mulling bringing in a new tribunal bill related to their functioning and appointments of their members either in the ongoing Budget session or the Monsoon session of Parliament.

In November last year, the top court had struck down the provisions of the Tribunals Reforms Act, 2021 on appointment and tenure of tribunal members, for being violative of its earlier judgments on the issue. Mr. Venkataramani said that the new bill will be in accordance with last year's verdict and smoothen the functioning and appointments of members in various tribunals.

**VIKAS/PTI/2058**

**Jaishankar**

External Affairs Minister Dr. S Jaishankar has said that the government is closely monitoring the emerging developments in West Asia and relevant Ministries are coordinating to ensure effective response. Making a statement in Rajya Sabha regarding the situation in West Asia, Dr Jaishankar said that given the severity of the situation, the government is working to ensure that both the security and safety of the citizens are protected. He said the government believes that dialogue and diplomacy continue to pursue to de-escalate in the region.

**[S/B-S JAISHANKAR ON INDIA STAND-29 SECS]**